


DD9 వార
తెలుగు దినపత్రిక

## ఎన్టీఆర్ – రామ్ చరణ్ మరోసారి..
# ఫ్యాన్స్ కు పూనకాలే




సంపుటి : 02 సంచిక : 279 హైదరాబాద్, మే, శనివారం 09, 2026 పేజీలు : 04 వెల : 3.00

# అందరి చూపు తమిళనాడు వైపు

- తమిళనాడులో మళ్లీ రాజకీయ హైడ్రామా
- విజయ్ ప్రభుత్వ ఏర్పాటుపై సందిగ్ధం
- గవర్నర్ కార్యాలయం విజయ్‌కు చుక్కెదురు
- టీవీకే కు ఐయుఎంఎల్ షాక్
- మద్దతు ఉపసంహరించుకున్న ఐయుఎంఎల్
- వీసీకే నుంచి అధికారిక లేఖ రాలేదు
- తమిళనాడులో గంట గంటకు
- మారుతున్న రాజకీయ సమీకరణాలు
- విజయ్ ప్రభుత్వం ఏర్పడుతుందా..?
- లేక మరో రాజకీయ ట్విస్ట్ ఎదురా..?

హైదరాబాద్,మే 08,(డిడి9 వార్త )

తమిళనాడు రాజకీయాల్లో మరోసారి ఉత్కంఠభరిత పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. ఇటీవల జరిగిన రాజకీయ పరిణామాల నేపథ్యంలో ప్రభుత్వ ఏర్పాటుపై స్పష్టత వస్తుందనుకున్న తరుణంలో ఇప్పుడు మళ్లీ అనిశ్చితి నెలకొంది. ముఖ్యంగా నటుడు విజయ్ నేతృత్వంలోని తమిళగ వెట్రి కజగం(టీవీకే ) ప్రభుత్వ ఏర్పాటుకు అవసరమైన సంఖ్యాబలం విషయంలో కొత్త సందేహాలు తలెత్తాయి. మొదటగా టీవీకే కు మద్దతు ఇస్తామని ప్రకటించిన ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్(ఐయుఎంఎల్ ) తాజాగా తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది. దీంతో విజయ్ శిబిరానికి తొలి షాక్




# రాజకీయ భిక్ష పెట్టిన గడ్డను మరువను

- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కీలక ప్రకటన
- కొడంగల్‌లో శ్రీ వేంకటేశ్వరస్వామి
- ఆలయ పునర్నిర్మాణానికి భూమిపూజ
- రూ.110 కోట్లతో ఆలయ అభివృద్ధి పనులకు శ్రీకారం
- కొడంగల్ అభివృద్ధే లక్ష్యంగా సమగ్ర ప్రణాళిక
- లగచర్లను ఎడ్యుకేషనల్ హబ్‌గా తీర్చిదిద్దే దిశగా చర్యలు
- కృష్ణా జలాలతో కొడంగల్ భూములు తడవాలి: సీఎం
- జిల్లా మంత్రులు, అధికారులపై సీఎం కీలక వ్యాఖ్యలు
- అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలని స్పష్టమైన ఆదేశాలు
- కొడంగల్ నుంచి దౌల్తాబాద్, కోస్గి ఆలయాలకు శంకుస్థాపన
- నియోజకవర్గ అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యం: సీఎం
- కొడంగల్ రాజకీయ, అభివృద్ధి కేంద్రంగా మారుతుందని వ్యాఖ్య



హైదరాబాద్, (డిడి9 వార్త):

వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజకవర్గాన్ని దేశానికే ఒక ఆదర్శ మోడల్‌గా తీర్చిదిద్దుతున్నామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. శుక్రవారం కొడంగల్‌లో రూ.110 కోట్ల వ్యయంతో నిర్మించనున్న శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయ పునర్నిర్మాణ పనులకు ఆయన భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో సీఎం మాట్లాడుతూ, ..మిగతా 2లో

## ముఖ్యమంత్రిగా, హోంమంత్రిగా
# రేవంత్ రెడ్డి అట్టర్ ఫ్లాప్

- ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాలపై దాడులు జరిగాయని వ్యాఖ్య
- ఐఏఎస్ క్వార్టర్స్‌లో ఐపీఎస్ అధికారిని భార్య హత్య ఘటన ప్రస్తావన
- రాష్ట్రంలో మహిళల భద్రత ప్రమాదంలో ఉందని విమర్శ
- "సీపీ సుమతి ఆపరేషన్‌తో మహిళల భద్రత బట్టబయలైంది"
- పోలీసు వ్యవస్థ పనితీరుపై ప్రశ్నలు
- ప్రజల్లో భద్రతాభావం పెరిగిందని వ్యాఖ్య
- ప్రభుత్వ తీరుపై తీవ్ర ఆగ్రహం
- అధికార యంత్రాంగం విఫలమైందని ఆరోపణ



హైదరాబాద్, (డిడి9 వార్త):

రేవంత్ రెడ్డి పాలనలో శాంతిభద్రతలు పూర్తిగా దిగజారిపోయాయని మాజీ మంత్రి, బిఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు ధ్వజమెత్తారు. NCRB గణాంకాలతో తెలంగాణలో ..మిగతా 2లో

# మూసీ పునరుజ్జీవనానికి ముహూర్తం ఖరారు

- ఆగస్టు నుంచి పనులు షురూ
- వచ్చే ఏడాది డిసెంబర్ నాటికి పూర్తి
- రబ్బర్ డ్యాంలతో పర్యాటక శోభ
- 5 కి.మీ మేర తొలి దశ పనులకు గ్రీన్ సిగ్నల్
- నదిలో పర్యాటకాన్ని పెంచేలా వినూత్న చర్యలు
- ఆసియా అభివృద్ధి బ్యాంక్ తో నిధులు
- నార్సింగి నుంచి గౌరెల్లి వరకు ఎలివేటెడ్ కారిడార్
- నివాసాలపై ప్రభావం పడకుండా అలైన్‌మెంట్లు
- ప్రాజెక్టు ప్రయోజనాలపై విస్తృత ప్రచారం

హైదరాబాద్, (డిడి9 వార్త):

భాగ్యనగర గుండెకాయ లాంటి మూసీ నదికి పునర్వైభవం తీసుకువచ్చేందుకు ప్రభుత్వం అడుగులు వేగవంతం చేసింది. మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టు పనులను ఈ ఏడాది ఆగస్టు నాటికి ప్రారంభించి, వచ్చే ఏడాది డిసెంబర్ నాటికి మొదటి దశను పూర్తి చేయాలని మంత్రివర్గ ఉపసంఘం అధికారులను ఆదేశించింది. శనివారం ప్రజాభవన్‌లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అధ్యక్షతన కేబినెట్ సబ్ కమిటీ సభ్యులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ సమావేశమై ప్రాజెక్టు పురోగతిపై సుదీర్ఘంగా చర్చించారు. ప్రజల ఆస్తులకు, నివాసాలకు ఇబ్బంది కలగకుండా, అత్యంత పారదర్శకంగా ఈ ప్రాజెక్టును పట్టాలెక్కించాలని మంత్రులు దిశానిర్దేశం చేశారు.

**తొలి దశ పనులు.. నిధుల సమీకరణ**

మూసీ ప్రక్షాళనలో భాగంగా తొలి దశలో హిమాయత్ సాగర్ మరియు ఉస్మాన్ సాగర్ నుంచి బాపుఘాట్ వరకు ..మిగతా 2లో



# కేటీఆర్‌లా దోచుకోవడం, దాచుకోవడం తెలియదు

- బీఆర్ఎస్ హయాంలో రైతులకు బేడీలు వేసి ఇబ్బందులకు గురి చేశారన్న బండి సంజయ్
- అలా హింసించడం తమకు తెలియదన్న బండి సంజయ్
- వారిలా డ్రగ్స్ తీసుకోవడం తనకు తెలియదని వ్యాఖ్య

హైదరాబాద్, (డిడి9 వార్త):

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కేటీఆర్‌లా దోచుకోవడం, దాచుకోవడం తనకు తెలియదని అన్నారు. బీఆర్ఎస్ హయాంలో ..మిగతా 2లో



# తుమ్మిడిహెట్టి పునరుద్ధరణే ధ్యేయం..

- తుమ్మిడిహెట్టి ప్రాజెక్టును మళ్లీ గాడిలో పెడతాం: జూపల్లి
- కాళేశ్వరం వల్లే రాష్ట్రంపై భారీ ఆర్థిక భారం: మంత్రి విమర్శలు
- బీఆర్ఎస్ వైఫల్యాలే రైతులకు శాపం
- మహారాష్ట్రతో చర్చించి ప్రాజెక్టు పూర్తి చేస్తాం
- బీజేపీ ఎంపీలు ప్రధాని వద్ద ప్రాజెక్టు అంశం ప్రస్తావించాలి



హైదరాబాద్, (డిడి9 వార్త):

కొమురం భీం జిల్లా పర్యటనలో ఉన్న ఎక్సైజ్ , పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తుమ్మిడిహెట్టి ప్రాజెక్టుపై కీలక వ్యాఖ్యలు చేశారు. గత ప్రభుత్వ హయాంలో నిర్లక్ష్యానికి గురైన ఈ ప్రాజెక్టును కాంగ్రెస్ ప్రభుత్వం మళ్లీ పట్టాలెక్కిస్తుందని ఆయన స్పష్టం చేశారు. సాగునీటి రంగంలో గ్రావిటీ ద్వారా నీటిని అందించే గొప్ప అవకాశాన్ని బీఆర్ఎస్ ప్రభుత్వం కాలరాసిందని ఆయన విమర్శించారు.

మంత్రి జూపల్లి మాట్లాడుతూ, "2008లో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి.. డా. బీఆర్. అంబేద్కర్ ప్రాణహితచేవెళ్ల సుజల స్రవంతి ప్రాజెక్టుకు (తుమ్మిడిహెట్టి బరాజ్) భూమిపూజ చేశారు. రూ. 38,500 కోట్ల అంచనా వ్యయంతో 16 లక్షల ఎకరాలకు సాగునీరు అందించడమే లక్ష్యంగా ఈ ప్రాజెక్టును చేపట్టారు. 106 కిలోమీటర్ల ..మిగతా 2లో